

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 19 జూన్ 2025 | పేజీలు : 04


## విద్యార్థులకు, విద్యా మిత్ర కిట్లు పంపిణీ..

**- పిల్లల బ్యాగులు, పుస్తకాలపై జగన్ రెడ్డి ఫోటోలెందుకు - వైసీపీ అధినేత జగన్ పై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే పరిటాల సునీత.**



విద్యార్థులకు విద్యామిత్ర కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**చెన్నేకొత్తపల్లి, జూన్, 18(ప్రభాతవార్త**

చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్ల పంపిణీ బుధవారం ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు, ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు, అనంతరం ఎమ్మెల్యే సునీత విద్యార్థులకు సర్వేపల్లి రాధకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు అందజేశారు. పాఠశాల మొత్తం పరిశీలించి.. కొన్ని చోట్ల లోపాలను సరిదిద్దుకోవాలని సూచించారు. భోజనం నాణ్యత కూడా పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ చదువుకు పెద్దపీట వేస్తున్నారన్నారు. పాఠశాలలంటే దేవాలయాలు అలాంటి చోట కూడా గత ప్రభుత్వ వైకాపా పాలకులు రాజకీయాలకు తెరలేపారన్నారు. ఎక్కడైనా పిల్లలకు స్వతంత్ర సమరయోధుల గురించి గొప్ప వ్యక్తుల గురించి చెప్పాలి కానీ.. సైకో జగన్ రెడ్డి పిల్లలకి ఇచ్చే స్కూల్ బ్యాగులపై కూడా తన ఫోటోలు వేయించుకున్నారన్నారు. ఈ వ్యవస్థను మార్చాలన్న ఉద్దేశ్యంతో సర్వేపల్లి రాధాకృష్ణన్

మిగతా 4లో...

## కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

- కేంద్ర ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించాలి - ఎంపి అంబికా లక్ష్మీనారాయణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, జెడ్‌పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 18 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో ఆయా శాఖల జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని, పథకాల పట్ల అవగాహన కల్పించాలని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో దిశా జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని ఎంపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్‌పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, జెడ్‌పి సిఇఒ శివశంకర్, డిప్యూటి సిఇఒ వెంకటసుబ్బయ్య, ఆయా శాఖల జిల్లా అధికారులు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి అంబికా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిపై సమీక్ష నిర్వహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కొన్ని కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో వెనుకబడి వున్నామని, అందులో సమస్యలను అధిగమించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేలా అధికారులు పనిచేయాలన్నారు. పబ్లిక్ హెల్త్ శాఖ ద్వారా పట్టణాలలో అమలు చేస్తున్న రక్షిత మంచి నీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వంటి పలు కేంద్ర పథకాల అమలు వివరాలను అధికారులు వివరించగా, డిపిఆర్ స్టేజిలో వున్న వివరాలు, నిధుల పెండింగ్ అంశాలు, అమలు చేస్తున్న వాటి పురోగతి వివరాలను అందించాలన్నారు. అనంతపురం నగరాన్ని స్మార్ట్ సిటీ గా మార్చుకునేలా అవకాశం వుందని, ఇందుకోసం కొన్ని పంచాయతీలను కలుపుకోవాలని, ఇందుకు సంబంధించి సంబంధిత ప్రజాప్రతినిధులతో మాట్లాడాలని, అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని, ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. పిఎం ఫసల్ బీమా యోజన పట్ల రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతుల పంటల సాగులో మార్పులు వచ్చేలా, అవగాహన కల్పించేలా కిసాన్ మేళాలు ఏర్పాటు చేయాలన్నారు. నిరుద్యోగులకు కిసాన్ డ్రోన్స్ అందించి ఉపాధి కల్పించేలా చూడాలని సూచించారు. రైతుల భూసార పరీక్షలను విరివిగా చేపట్టాలని సూచించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో డ్రిప్ అందిస్తున్నారన్నారు. ఆయుష్మాన్ భారత్ తదితరాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారికి సదరు పథకాల లబ్ది చేకూరేలా చూడాలన్నారు. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో పారదర్శకంగా, ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి పక్కాగా ఉపాధి పనులు జరిగేలా చూడాలని, జాబ్ కార్డులు తీసుకున్న కూలీలు అందరికీ వందరోజుల పనులు కల్పించాలని, అధికారులు ప్రోటోకాల్‌ను క్షేత్రస్థాయి వరకు అందరూ జాగ్రత్తగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏపిఎస్‌పిడిసిఎల్ ద్వారా పిఎం సూర్య ఘర్ కేంద్ర పథకం ద్వారా సంప్రదాయేతర విద్యుత్ కొరకు సోలార్ రూఫ్ టాప్ ఇంటిపైన ఇన్‌స్టాల్ చేసుకునేలా అధికారులు ప్రజలకు మరింత విరివిగా అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకులు కూడా సహకరించి విరివిగా రుణాలు మంజూరు చేయాలన్నారు. డయాలసిస్ వున్న ఆసుపత్రుల్లో జనరేటర్ సౌకర్యం వినియోగంలోకి తీసుకురావాలని, డయాలసిస్ అవసరమైన ప్రాంతాలను గుర్తించి డిపిఆర్ తయారు చేసి పంపాలని తెలిపారు. ఉరవకొండ నుండి వయా గుంతకల్లు మీదుగా విజయవాడకు బస్సు ఏర్పాటు

మిగతా 4లో...

## రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

- వి. అగ్రహారం గ్రామాన్ని దత్తత తీసుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**అమరాపురం జూన్ 18(ప్రభాతవార్త**

రాష్ట్రం సర్వతోముఖ అభివృద్ధి నవ్యాంధ్ర నిర్మాత రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు తోనే సాధ్యమని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పేర్కొన్నారు. మండల పరిధిలోని కర్ణాటక సరిహద్దును ఉన్న వి. అగ్రహారం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. అగ్రహారం గ్రామాన్ని నేటి నుండిదత్తతు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ప్రకటించారు. స్థానిక సర్పంచ్ రామన్న ధనుంజయ సమక్షంలోగ్రామ ప్రజల తో పాటు స్థానిక కూటమి నాయకులతో ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను పరిష్కరించడానికి పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలను మాజీ ఎమ్మెల్సీ సమక్షంలోపరిశీలించారు. గ్రామాలలో పార్టీలకతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల నుండి సమస్యలను తెలుసుకోవడంతో పాటు తక్షణం పరిష్కరించాలని స్థానిక అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 25 లక్షల రూపాయలు సీసీ రోడ్డు ఏర్పాటు చేసినట్లు అదేవిధంగా తల్లికి వందనం శ్రీ గ్యాస్ పింఛన్ల పెంపు, తదితర కార్యక్రమాలను వివరించారు. బస్సు సౌకర్యం త్రాగునీటి ఎద్దడి స్మశాన వాటిక ఇంటి స్థలాలు మహిళా సంఘాల సమస్యలు తదితర ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారుల ఆదేశించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అమరాపురం అగ్రహారం నందు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీనరసింహం, ఎంపీడీవో రామారావు, ఏవో మంజునాథ్ గుడిబండ ఎస్సై రాజు అమరాపురం ఏఎస్ఐ రామాంజనేయులు, టిడిపి నాయకులు మండల కన్వీనర్ గణేష్, శివ రుద్రప్ప, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, నాగోనపల్లి మంజునాథ్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు శివకుమార్ యాదవ్, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, పార్లమెంట్ తెలుగువత ఉపాధ్యక్షుడు రఘు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు కే ఎన్ పల్లి సురేష్ , టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి నవీన్ కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విరుపాక్ష ,డీలర్ ఉమేష్, సిద్దేష్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, అమరాపురం నాగరాజు, దాదా పీర్, మారుతి ప్రసాద్, డీలర్ల సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టుడియో హనుమంతు, దాసరి రవి, చంద్రప్ప ,నాగరాజు, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, నిరంజన్, రాధాకృష్ణ, ఏపీఓ శివన్న ,టెక్నికల్ అసిస్టెంట్ హనుమంతరాయ, మాజీ ఎంపీపీ రామిరెడ్డి గ్రామ కార్యదర్శిలు ఈరకరియప్ప ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



పల్లెనిద్ర కార్యక్రమంలో నిద్రిస్తున్న ఎమ్మెల్యే

## ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి వర్గీయునిపై

## టిడిపి నేత పరిటాల శ్రీరామ్ వర్గీయుల దాడి

**- చిగిచెర్ల అరవింద్ రెడ్డికి తీవ్ర గాయాలు - బెంగళూరు ఆసుపత్రికి తరలింపు**



తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి అనుచరుడు అరవింద్ రెడ్డి

**అనంతపురం, జూన్ 18, (ప్రభాతవార్త బ్యూరో)**

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మాజీ శాసనసభ్యుడు గోనుగుంట్ల సూర్యనారాయణ అలియాస్ వరదాపురం సూరి అనుచరుడు పై బుధవారం టిడిపి నేత పరిటాల శ్రీరామ్ వర్గీయులు దాడి చేశారు వరదాపురం సూరి అనుచరుడు చిగిచెర్ల అరవింద్ రెడ్డి పై ఎన్ఎస్ గేటు వద్ద ఉన్న ఒక దాబా వద్ద దాడి చేసి చేయటం తో అరవింద్ రెడ్డిని మొదట అనంతపురంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు నిర్వహించి తదుపరి వైద్య పరీక్షల కోసం బెంగళూరుకు ఈ దాడి పై ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి వర్గీయుడు అరవింద్ రెడ్డి ఏం చెబుతున్నాడంటే ... తనపై దాడి చేసి చంపాలని పరిటాల శ్రీరామ్ వర్గీయులు ప్రయత్నం చేశారన్నారు. గత రెండు నెలలుగా పరిటాల శ్రీరామ్ ముఖ్య అనుచరుడు వెంకటేష్ యాదవ్ అలియాస్ వెంకీ యాదవ్ తనతో సన్నిహితం గా వుంటూ పెనుకొండ లో ఎదో పని వుంది అంటు నమ్మబలికి పెనుకొండ కి వెళ్దాం అని పిలిచాడు అన్నాడు. నా కారు లో పోదాం అన్నా వినకుండా వెంకీ కార్లో నే నన్ను తీసుకెళ్లి చెన్నేకొత్తపల్లి దగ్గర హైవే లో ఒక దాబా వద్ద టీ త్రాగడానికి పథకం ప్రకారం ఆపారు అన్నారు. డాబా దగ్గర వున్న వి. తీ గేట్, దామాజి పల్లి గ్రామాలకు చెందిన పరిటాల శ్రీరామ్ అనుచరులు కాశీమ్, దుబ్బ నాగరాజు, పులి తో పాటు సుమారు కొంతమంది వ్యక్తులు వచ్చి మా నాయకుడు పరిటాల శ్రీరామ్ ని ప్రెస్ మీట్లలో మాట్లాడే వాడివా అంటు మేము వీడియో తీస్తాం మా అన్నకు క్షమాపణ చెప్పు అంటు నాపై కొట్టారని వరదాపురం సూరి వర్గీయుడు చిగిచెర్ల అరవింద్ రెడ్డి చెప్పాడు. నేను ఎందుకు క్షమాపణ చెప్పాలి అంటూ మాట్లాడు తుండగా టిడిపి నేత పరిటాల శ్రీరామ్ నిన్ను చంపమన్నాడు అంటూ రాడ్లతో నా రెండు కాళ్ళు, చేతులు మీద విపరీతంగా కొట్టి చంపుతుండగా అక్కడే వున్న కొంతమంది ప్రజలు గెట్టిగా అరుపులు వేయగా కొట్టడానికి వచ్చిన వారు పారిపోయారు అని అరవింద్ రెడ్డి వివరించారు. ఇదిలా ఉండగా సికేపల్లి దాబా వద్ద తీవ్ర గాయాలతో ఉన్న చిగిచెర్ల అరవింద్ రెడ్డిని మొదట సికేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ఆ తర్వాత అనంతపురంలోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. అనంతపురం ఆస్పత్రిలో చికిత్సలు నిర్వహించిన అనంతరం రెండు కాళ్లు, చేతిలో తీవ్రంగా దెబ్బ తినడంతో మెరుగైన చికిత్స కోసం అరవింద్ రెడ్డిని బెంగళూరు తరలించినట్లు తెలియ వచ్చింది . ఈ సంఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చిగిచెర్ల అరవింద్ రెడ్డి పోలీస్ అధికారులను కోరుచున్నారు..

## పారిశుద్ధ్య నిర్లక్ష్యంపై కమిషనర్ సీరియస్

- శానిటరీ సెక్రటరీ నరసింహమూర్తి సస్పెండ్
- శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కి షోకాజ్ నోటీస్
- కమిషనర్ బాలస్వామి

**అనంతపురం జూన్ 18 ప్రభాతవార్త**



నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అరవిందనగర్ ఏరియా శానిటరీ సెక్రటరీ నరసింహమూర్తిని నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి సస్పెండ్ చేశారు. బుధవారం నగరంలో సాధారణ పర్యవేక్షణలో భాగంగా ఆయన పర్యవేక్షించినపుడు అరవిందనగర్‌లో స్థానిక ప్రజలు ఇంటింటి చెత్త సేకరణ చేయడంలో సంబంధిత సిబ్బంది, అధికారులు సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని ఫిర్యాదు చేశారు. ఆ మేరకు కమిషనర్ ఆ ప్రాంతంలోని పారిశుద్ధ్య పనులను పరిశీలించి శానిటరీ సెక్రటరీపై చర్యలు తీసుకున్నారు. అదే విధంగా సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్‌కు షోకాజ్ నోటీసు జారీ చేస్తూ 24 గంటలలోపల సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. నగరంలో పాశిశుద్ధ్య పర్యవేక్షణ నిరంతర ప్రక్రియ అని సంబంధిత సచివాలయ శానిటరీ సెక్రటరీలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రాయితీ వ్యవసాయ యంత్ర పరికరాలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి జూన్, 18, ప్రభాతవార్త**

ప్రభుత్వం రైతులకు రాయితీ క్రింద అందించిన వ్యవసాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో వ్యవసాయ పరికరాలు రాయితీపై పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో 200425 సంవత్సరములో వ్యవసాయ యంత్ర పరికరాలు రాయితీపై 1021 రైతులకు గాను రూ. ఒక కోటి 72 లక్షల 75 వేల,038 ల రాయితీపై పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. రోటవేటర్లు, బ్రష్ కట్టర్లు, స్ప్రేయర్లు, మతుకలు, నూర్పిడి యంత్రాలు వంటివి రైతులకు ఆర్. ఎస్.కె.ల ద్వారా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అందజేసిన ఈ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా లోని ఎఫ్ పి ఓ ప్రతినిధులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఎఫ్ పి ఓ లు చేపడుతున్న రైతుల కార్యక్రమాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ పి ఓ లు రైతులకు గిట్టుబాటు ధర అందించడానికి తీసుకోవలసిన చర్యలను, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను ఎఫ్ పి ఓ లకు సవివరంగా తెలియజేశారు. ఎఫ్ పి ఓ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు చేపట్టవలసిన కార్యాచరణ కార్యక్రమాలను ఎఫ్ పి ఓ లు కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వై వి సుబ్బారావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, వ్యవసాయ అభివృద్ధి అధికారులు, వ్యవసాయ అధికారులు, ఎఫ్ పి ఓ ప్రతినిధులు, రైతులు రైతు సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం సీట్లకు భారీ డిమాండ్...!

- ఎస్సీ, బీసీ గురుకులాల్లో 3320 సీట్లకు...17795 దరఖాస్తులు
- కన్వీనర్ కార్యాలయాల చుట్టు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రదక్షణలు
- ప్రజా ప్రతినిధుల సిఫారస్సు లేఖలతో మరి కొందరు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 18 ప్రభాతవార్త**

ప్రభుత్వ గురుకులాల్లో నాణ్యమైన విద్య అందుతుండటంతో సీట్లకు భారీ డిమాండ్ ఏర్పడింది. పరిమితి సీట్లు, రిజర్వేషన్ పద్ధతిలో ఖాళీలను భర్తీ చేస్తుండటంతో ఆయా కోటాల్లో సీట్లు పొందడానికి చాలా మంది పలు రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆఖరికి ప్రజా ప్రతినిధుల లేఖల సైతం తీసుకుని కన్వీనర్ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాలు-అంబేద్కర్ గురుకులాలు 28 ఉన్నాయి. అందులో 5వ తరగతికి 1200 సీట్లు ఖాళీగా ఉండటంతో 7593 దరఖాస్తులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంకు 1040 సీట్లు ఖాళీగా ఉండటంతో 4944 దరఖాస్తులు వచ్చాయి. అందులో ఇంకా 10,297 మంది విద్యార్థులకు సీట్లు రాలేదు. అలాగే మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ గురుకుల విద్యాలయాలు 16 ఉన్నాయి. అందులో 5వ తరగతికి 1080 సీట్లు ఖాళీ ఉండటంతో 5260 దరఖాస్తులు వచ్చాయి. అందులో 4570 మంది విద్యార్థులకు ప్రవేశ పరీక్షకు హాజరైయ్యారు. ఇప్పటి వరకు రెండు ఎంపిక జాబితాలు విడుదల అయ్యాయి. అందులో 1080 మందికి సీట్లు వచ్చాయి. ఇంకా 5180 మంది విద్యార్థులకు సీట్లు రాలేదు. దీనిని బట్టి చూస్తే గురుకులాల్లో సీటు కోసం ఎంత డిమాండ్ ఉందో బాగా అర్థం అవుతుంది. ఐదవ తరగతికి ప్రదేశం పొందితే పదో తరగతి వరకు, ఇంటర్‌లో ప్రదేశం పొందితే రెండేళ్లు గురుకులాల్లోనే ఉచిత నాణ్యమైన విద్యను పొందవచ్చు అనే ఆలోచనతో నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల తల్లిదండ్రులు సీట్లు కోసం అనేక పాట్లు పడుతున్నారు. ప్రతిభ ఆధారంగా, పారదర్శకంగా సీట్లును భర్తీ చేస్తున్నారు. సీట్లు రాని విద్యార్థుల తల్లిదండ్రులు సీట్లు కోసం మరలా ఎస్సీ, బీసీ గురుకులాల జిల్లా కన్వీనర్ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు. కొందరు అయితే వారికి తెలిసిన ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను సైతం తీసుకుని ప్రదిక్షణలు చేస్తున్నారు. అయినా కూడా తమ పిల్లలకు సీటు వస్తుందో...రాదోనని గ్రీవెన్స్ (పీజీఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్‌కు అర్జీలను అందజేస్తున్నారు. ప్రతి ఎడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో గురుకులాల్లో చదువుకోవడానికి సీట్లు కోసం పేద విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్, కన్వీనర్ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు కూడా గురుకులాల్లో అదనంగా సీట్లు పెంచడానికి లేదా కొత్త గురుకులాలు మంజూరు కోసం ప్రయత్నాలు చేస్తే చాలా మంది పేద విద్యార్థుల తల్లిదండ్రులు సీట్లు కోసం కార్యాలయాల చుట్టు తిరగాల్సిన పరిస్థితి ఉండదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అయితే సీట్లు కోసం దరఖాస్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్, సంబంధిత రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి అడ్మిషన్ల సంఖ్యను పెంచుతారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం అన్ని విధాలా సన్నద్ధం కావాలి

- విస్తృతమైన ఏర్పాట్లు చేపట్టాలి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్, జె.సీ.

**అనంతపురం, జూన్ 18 :(ప్రభాతవార్త బ్యూరో)**

ఈనెల 21వతేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం అన్ని విధాలా సన్నద్ధం కావాలని, ఈ కార్యక్రమం కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. బుధవారం రాత్రి అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నద్ధత, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్ లు, మండల విద్యాశాఖ అధికారులు, ఇతర మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ వెన్యూ కేంద్రంగా విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తదితరులు పాల్గొంటారన్నారు. జిల్లాలో కూడా ఈ కార్యక్రమం నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈనెల 19, 20, 21వ తేదీలలో వెన్యూలలో యోగా కార్యక్రమం చేయాలని, అందుకు సంబంధించిన వెన్యూ మొత్తం కనిపించేలా ఫోటోలు, వీడియోలు అందించాలన్నారు. ఈనెల 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి అవగాహన కోసం యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. యోగా కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా వివిధ రకాల జబ్బులకు పరిష్కారం లభిస్తుందని, ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. అధికారులు చిత్తశుద్ధితో స్ఫూర్తిదాయకంగా పనిచేసి అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, జెడ్పి సీఈఓ శివశంకర్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిఈఓ ప్రసాద్ బాబు, డిఆర్డీఏ పిడి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఆయుష్ జిల్లా అధికారి డా.భాస్కర్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, లాల్యానాయక్, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యోగా ఆంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్



వీడియో కాన్ఫరెన్స్‌తో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**పుట్టపర్తి(కలెక్టరేట్), జూన్ 18, ప్రభాతవార్త**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి అంతర్జాతీయ యోగా కార్యక్రమం నిర్వహణ, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, తల్లికి వందనం అంశాలపై .. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో కలసి కలెక్టర్టి.ఎస్. చేతన్.. జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఎంపిడివోలు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, మెడికల్ ఆఫీసర్లు, ఆయుష్ అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించు కొని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోందనన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 21న జిల్లా స్థాయి యోగా కార్యక్రమాన్ని హిందూపురం లోని ఎం జి ఎం మైదానం లో నిర్వహిస్తున్నామన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా జరిగే యోగాంధ్ర కార్యక్రమాన్ని అన్ని ఏర్పాట్లు చేసి విజయవంతం చేయలన్నారు. ఇందుకు గాను ముందు రోజు అంటే శుక్రవారం యోగా జరిగే ప్రాంతాలను పరిశీలించి..శానిటేషన్, తాగునీరు.. లాంటి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను తప్పక ఆహ్వానించాలని తెలిపారు. అన్ని మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రత్యేకించి వైద్యశాఖ నుండి వైద్యుల నుండి ఏఎన్ఎంల వరకు అలాగే ఐసిడిఎస్, డిఆర్డీఏ, మెప్మా, శాఖల వారీగా వారి పరిధిలో ఉన్న వారితో యోగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు ఎయిడెడ్ విద్యాసంస్థల్లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా యోగ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ప్రతి పౌరుని ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగ విశిష్టతను ప్రజలకు చాటి చెప్పేందుకు ఈ మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతోందనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఈ శనివారం యోగా థీమ్ తో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంతో పాటు యోగాంధ్ర కార్యక్రమాన్ని కూడా విడివిడిగా సంభందిత ఆప్ నందు విధిగా అప్ లోడ్ చేయాలన్నారు. తల్లికి వందనంకు సంభందించి ఈకేవైసీ వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో నిర్లక్ష్యానికి తావు లేదన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, జడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిఆర్డీఏ, డ్వామ పీడిలు నరసయ్య, విజయ ప్రసాద్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



నూతన ఎంపీడీవో
రంగనాయకులు

## నూతన ఎంపీడీవోగా రంగనాయకులు అదనపు బాధ్యతలు

బ్రహ్మసముద్రం జూన్ 18 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం నూతన ఎంపీడీవోగా రంగనాయకులు బుధవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఈవోపీఆర్డిగా పని చేస్తున్న రంగనాయకులకు ఇంచార్జి ఎంపీడీఓగా నియమిస్తూ జడ్పీ సీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు అయన బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవో గా బాధ్యతలు చేపడుతున్న ఏవో నంద కిషోర్ ను జిల్లా పరిషత్ కు ట్రాన్స్ఫర్ చేశారు

## మీసేవ కేంద్రాలను తనిఖీ నిర్వహించిన తహసీల్దార్ సుమతి

బ్రహ్మ సముద్రం జూన్ 18 ప్రభాతవార్త



తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కన్నెపల్లి, రాయలవప్పదొడ్డి, బొమ్మగాని పల్లి గ్రామాల యందు గల మీసేవ కేంద్రాల ను బ్రాహ్మ సముద్ర ము తహసీల్దార్ సుమతి అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి సూచిస్తూ ప్రభుత్వం కేటాయించిన ధరలను మాత్రమే వినియోగదారుల నుండి రుసుములు వసూలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుమతి.అర్ఐ నాగిరెడ్డి.వీఆర్ఓ పాల్గొన్నారు.

## ఎదురుగా వస్తున్న కారును తప్పించే క్రమంలో చెట్టును ఢీకొన్న లారీ

కళ్యాణదుర్గం రూరల్ జూన్ 18 ప్రభాతవార్త



లారీ చెట్టును ఢీకొనడంతో లారీ ముందు భాగం పూర్తిగా దెబ్బతిన్న దృశ్యం

మండలం పరిధిలోని దాసం పల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద లారీ చెట్టును ఢీకొనడం జరిగినది. వివరాల్లోకి వెళితే ..విందావనపూర్ నుంచి బళ్లారి వెళ్లే లారీ దాసం పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు మలుపు ఉండడంతో ఎదురుగా వస్తున్న కార్ నీ తప్పించే క్రమంలో లారీ చెట్టును ఢీకొనడం జరిగినది. ఈ సంఘటన మంగళవారం రాత్రి 11 గంటల సమయం లో జరిగినది అని గ్రామస్తులు తెలిపారు. భగవంతుని దయతో ఎవరికి ఏ ప్రాణం నష్టం జరగలేదు అనీ స్థానికులు తెలిపారు.

## కిడ్నీ వ్యాధితో వ్యక్తి మృతి

కంబదూరు, జూన్ 18, ప్రభాత వార్త



మృతుడు నరసింహులు (ఫైల్ ఫోటో )

కంబదూరు మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ ఎస్సీ కాలనీకి చెందిన నరసింహులు (51) అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ తన స్వగృహం నందు బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. గత కొన్ని నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నరసింహులు చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేక ఆరోగ్యం క్షీణించడంతో మరణించారని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి ఇద్దరు భార్యలు ముగ్గరు కూతుర్లు ఉన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుచున్నారు.

## గుండెపోటుతో తండ్రి మృతి.. అనాథలైన ముగ్గురు పిల్లలు

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 18, ప్రభాతవార్త



తండ్రి మృత దేహం చిన్నారుల దృశ్యం

కళ్యాణదుర్గం బోయ వీధికి చెందిన బాలు(40) ఇవాళ తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. దీంతో తన ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. రెండేళ్ల క్రితం తల్లి అనారోగ్యంతో మరణించారు. అప్పటి నుంచి పిల్లలను తండ్రి చూసుకుంటున్నారు. ఈయన పూజారి వృత్తిలో కొనసాగేవారు. తండ్రి మృతదేహం వద్ద పిల్లల రోదనలు అక్కడివారిని కన్నీరు పెట్టించాయి. ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి చిన్నారుల బాగోగుల విషయంలో చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల నిరసన

గుత్తి, జూన్ 18 ప్రభాతవార్త



పారిశుద్ధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య కార్మికులు వినూత్నంగా యోగా చేస్తూ తమ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యోగాతో కార్మికుల కడుపు నిండదని విమర్శించారు. అందుకు అయ్యే ఖర్చుతో కార్మికుల భవిష్యత్తు మెరుగవుతుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను తమకు వర్తింపచేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 23న ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, కుమార్, మురళి, రవి, ఆది, నరసింహులు, సూర్యనారాయణ, రామాంజనేయులు, మహేష్, సుంకన్న, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు లేపాక్షి ఆలయం హుండీ లెక్కింపు

లేపాక్షి, జూన్ 12 ప్రభాతవార్త

ప్రపంచ పర్యాటక కేంద్రంగా పేరొందిన లేపాక్షి శ్రీవీరభద్రస్వామి ఆలయం హుండీని గురువారం లెక్కిస్తున్నట్టు ఆలయ ఇఒ నరసింహమూర్తి తెలిపారు. ఉదయం 10 గంటలకు హుండీని లెక్కించడం జరుగుతుందన్నారు. హుండీ లెక్కింపుకు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు హాజరుకావాలని ఇఒ తెలిపారు.

## చిలమత్తూరు మండల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన నటరాజు

చిలమత్తూరు, జూన్ 18 ప్రభాతవార్త



బాధ్యతలు చేపడుతున్న తహశీల్దార్ నటరాజు

చిలమత్తూరు మండల తహశీల్దార్‌గా నటరాజు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వుంటూ రెవెన్యూకు సంబంధించిన సేవలు అందిస్తానని ఆయన తెలియచేశారు. బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ నటరాజును పలువురు రాజకీయ పార్టీల నాయకులుతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆధునిక పద్ధతిలో బోధించాలి

లేపాక్షి, జూన్ 18 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఒలు

మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆధునిక పద్ధతిలో విద్యను బోధించాలని ఎంఇఒ నాగరాజు, ఎంఇఒ-2



సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు

కుల్లాయప్పలు సూచించారు. బుధవారం మండలంలోని ఉపాధ్యాయులకు స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకం వంద శాతం విద్యార్థులకు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందచేయాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మండలంలో 13 మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మైదుగోళం, తిలక్‌నగర్ ప్రాథమిక పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలలను ప్రాథమిక పాఠశాలలుగా మార్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కార్మికులకు అవగాహన సదస్సు



కార్మికులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గుత్తి, జూన్ 18 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం వచ్చే నెల నుండి ప్రారంభించనున్న యుపిఎస్ పెన్షన్ విధానంపై బుధవారం స్థానిక రైల్వే ఇనిస్టిట్యూట్‌లో కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ కోఆర్డినేటర్ హెచ్ఎల్ఎన్ ప్రసాద్ కార్మికులకు నూతన పెన్షన్ విధానం పట్ల అవగాహన కల్పించారు. ఏ విధంగా తమ పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో శైల సుధాకర్, వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ మీనా కుమారి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బూదిలి విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్ల పంపిణీ

-టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి చేతుల మీదుగా అందజేత

గోరంట్ల, జూన్ 18 ప్రభాతవార్త



పాఠశాలలో కిట్లు పంపిణీ చేస్తున్న కన్వీనర్, కూటమి నేతలు

రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం బూదిలి పంచాయతీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కూటమి ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ చేపట్టిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లను విద్యార్థులకు బుధవారం అందచేశారు. ఇందులో భాగంగా పాఠ్యపుస్తకాలు, వర్క్ నోట్ పుస్తకాలు, యూనిఫామ్, స్కూల్ బ్యాగ్, బూట్లు, సాక్సులను విద్యార్థులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి, ఉత్తంరెడ్డి, నరేష్‌కుమార్, నిమ్మల శ్రీధర్, మాజీ కన్వీనర్ సోమశేఖర్, హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, వేణురాయల్, ఉమర్‌ఖాన్, జనసేన సంతోష్‌కుమార్, లక్ష్మీపతి, విక్రమ్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, రోహిత్, మురళి, ఈశ్వర్, సుబహాన్, బొబ్బిలి రామ్మోహన్, హరి, శేషు, వెంకటేష్, బాలాజీ, రామచంద్ర, రవిశంకర్, నటరాజ్, బ్రహ్మయ్య, బూదిలి గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ

బ్రహ్మసముద్రం జూన్ 18 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం వెస్ట్ కోడిపల్లి గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద అగ్రికల్చర్ అసిస్టెంట్ వరుణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం రాయితీ పై అందించిన వేరుశనగ విత్తనాలు టీడీపీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు మండల కన్వీనర్ పాలబండ్ల రాములు ఆదేశాల మేరకు వేరుశనగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



విత్తన వేరుశనగ పంపిణీ చేస్తున్న దృశ్యం

## హెచ్చేల్సీ మరమ్మత్తు పనులు నెలాఖరులోగా పూర్తి చేయాలి

హెచ్చేల్సీ అధికారులను ఆదేశించిన ప్రభుత్వ విప్ కాలవ.

రాయదుర్గం జూన్ 18 ప్రభాతవార్త

హెచ్చేల్సీ మరమ్మత్తు పనులు వేగవంతంచేసి నీటి విడుదల ముందే పూర్తి చేయాలని అధికారులను ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. రాయదుర్గంలోని ఎమ్మెల్యే స్వగృహంలో బుధవారం ఆయన హెచ్చేల్సీ అధికారులతో సమీక్షించారు. ఋతుపవనాల ప్రభావంతో తుంగభద్ర ప్రాజెక్టుకు ముందే నీరు చేరుతున్నందున జూలై మొదటి వారంలోనే కాలువలకు నీటి విడుదలకు యంత్రాంగం సన్నద్ధమవుతోందన్నారు. ప్రధాన కాలువ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అండర్ టన్నెల్, బ్రిడ్జి, లైనింగ్ పనుల పురోగతిపై ఆరాతీశారు. పనులు ఆలస్యమైతే నీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. ఈసారి ముందే నీటిని విడుదల చేయటానికి వీలుగా పనుల్లో వేగం పెంచాలన్నారు. అవసరమైతే విద్యుత్ కాంతితో రాత్రింబవళ్ళు పని కొనసాగించాలని సూచించారు. అందుకు అనుగుణంగా సాంకేతిక సిబ్బంది, కూలీల సంఖ్యను పెంచుకోవాలన్నారు. నీటి విడుదలకు సమయం దగ్గర పడుతున్నందున అలసత్వం మంచిది కాదన్నారు. పనులు వేగం పెంచాలనే తన క్షేత్ర స్థాయి పర్యటనలో ఇది వరకే సూచించానన్నారు. వైకాపా పాలనలో కాలువ మరమ్మత్తు పనులు జరక్కపోవడంతో పదేపదే గండ్లుపడి పొలాలకు నీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. అలాంటి పరిస్థితి పునరావృత్తం కాకూడదన్న ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.35కోట్లు మంజూరు చేయించి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయవద్దని ఆయన హెచ్చరించారు. సమావేశంలో హెచ్చేల్సీ లోక్ డివిజన్ ఈఈ పార్థసారథి, హెచ్చెల్సీ డీ.ఈ. దివాకర రెడ్డి, జేఈ అల్తాఫ్‌లు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్య పరిరక్షణ

ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ.

రాయదుర్గం జూన్ 18 ప్రభాతవార్త



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు యోగా ఎంతగానో ఉపకరిస్తుందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వాహణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈనెల 21న విశాఖపట్నం లో ఐదు లక్షల మందితో నిర్వహిస్తున్న సామూహిక యోగా వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటున్నారని తెలియచేసారు. రాయదుర్గం పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో బుధవారం యోగా విశిష్టత గురించి ఆయన వివరించారు. కలుషిత వాతావరణం, గాలి, తాగునీటితో పాతిక, ముప్పై ఏళ్లకే కొందరు బీపీ, షుగర్ లాంటి జబ్బుల బారిన పడుతున్నారన్నారు. మరికొందరు అత్యంత ప్రమాదకరమైన గుండెజబ్బుల బారినపడుతున్నారన్నారు. రోగాలు చుట్టుముట్టి ఆస్పత్రుల చుట్టూ తిరక్కుండ ఉండాలంటే ఎవరికి వారు ఆహారపు అలవాట్లు, దిన చర్య స్వీయ నియంత్రణ అలవర్చుకోవాలన్నారు. యోగా ద్వారా మనసు, శ్వాస, ఆలోచనలపై నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. దిన చర్యలో ప్రతి ఒక్కరూ యోగాను ఓ భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ హనుమంత రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, గాజుల వెంకటేశులు, పోరాళ్ల పురుషోత్తం, టి.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న కదిరిలో జాబ్ మేళా

పుట్టపర్తి (కల్చరల్) , జూన్ 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూన్ 20, 2025 వ తేదీన శుక్రవారం ఉదయం 900 గంటలకు కదిరి లో ఎస్ టి ఎస్ ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి బండ్ల హరికృష్ణ కోపరేటన్లో తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో టిసిఎల్, టాటా ఎలెక్ట్రానిక్, డాక్టర్ రెడ్డీస్, కియా ఇండియా, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, హుండాయ్ మోబిస్, ఎల్ఎంఎస్, కేఐఎంఎల్, ఏసిటి, డిఎస్‌సి, లాంటి 11బహుళ జాతీయకంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. ఈ జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /ఎం. ఫార్మసీ, నర్సింగ్ / డిగ్రీ , బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 12 వేల నుండి 30 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,తీసుకొని అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 93901 76421 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/user-registration లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.

## శిథిలావస్థకి చేరుకున్న గ్రామ సచివాలయ భవనం

కళ్యాణదుర్గం రూరల్ జూన్ 18 ప్రభాతవార్త




శిథిలావస్థలో సచివాలయ భవనం

కళ్యాణదుర్గం మండలం ముద్దినాయనపల్లి పంచాయతీలోని సచివాలయ భవనం శిథిలావస్థకి చేరుకోవడంతో భయం గుప్పెట్లో సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ భవనం నిర్మాణం 20 సంవత్సరములు పైన కావడం వలన భవనం పూర్తిగా శిథిలావస్థకి చేరింది అనీ వర్షం వస్తే పై కప్పు నుండి వర్షపు నీరు



సచివాలయ భవనంలోని పై కప్పు భాగంలో పెచ్చులు ఊడుతున్న దృశ్యం

లోపలికి పడుతున్నాయని సచివాలయ ఉద్యోగులు తెలిపారు. వర్షం వచ్చినప్పుడు వర్షం నీరు గదులలోకి పడటం వలన సచివాలయ ఉద్యోగులు ఎక్కడ కూర్చోవాలో తెలియని పరిస్థితి అని చెబుతున్నారు. భవనం పై కప్పు అంతా చీలుకలతో పేచ్చలు ఊడుతున్నాయని పచివాల ఉద్యోగులు ప్రజలు సచివాలయంలోకి రావాలంటేనే ఎక్కడ పై కప్పు పేచ్చులూడి తల మీద పడతాయని భయపడుతున్నారు. నూతన సచివాలయ భవనం నిర్మాణంలో ఉన్నప్పటికీ భవనం పనులు మధ్యలోనే ఆగిపోవడంతో పూర్తికాని సచివాలయ భవనం నూతన భవనం చుట్టూ పిచ్చి మొక్కలతో నిండిపోయిన వైనం ఇకనైనా ప్రభ్నుత్వ మరియు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని నూతన భవనం పనులు పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

మధ్యలోనే ఆగిపోయిన నూతన సచివాలయ భవనం పనులు →



## ఒక కుటుంబంలోని ఓట్లన్నీ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండాలి

- బీఎల్‌వోలు ఇంటింటి పరిశీలన నిర్వహించి ఫారమ్-8 తీసుకోవాలి - రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఈఆర్‌వో డి.తిప్పేనాయక్



సమావేశంలో మాట్లాడుతున్న ఓటరు నమోదు అధికారి, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ తహశీల్దార్ డి.తిప్పేనాయక్

ఉరవకొండ, జూన్ 18 ప్రభాతవార్త

ఒక కుటుంబంలోని ఓట్లన్నీ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండాలని అలా కాకుండా ఇతర పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఉంటే అందరికీ ఒకే పోలింగ్ స్టేషన్‌లోకి చేర్చడానికిగాను బీఎల్‌వోలు ఇంటింటి పరిశీలన నిర్వహించి



సమావేశానికి హాజరైన అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు

ఫారమ్-8 దరఖాస్తులు తీసుకోవాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్ అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం 149-ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులుపై చర్చించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు అధికారి డి.తిప్పేనాయక్ మాట్లాడుతూ బీఎల్‌వోలు నిర్వహించే ఇంటింటి పరిశీలన ప్రక్రియను సూపర్‌వైజర్లు పర్యవేక్షించాలన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సోనియా శీనా మాట్లాడుతూ బీఎల్‌వోల పేర్లు, వారి మొబైల్ నంబర్లను అందజేయాలని కోరారు. ప్రతి ఓటరుకు వారి ఆధార్ సంఖ్యలో అనుసంధానం చేయాలని జనసేన పార్టీ ప్రతినిధి చంద్రశేఖర్ కోరారు. బీఎల్‌వోలు ఇంటింటి పరిశీలన నిర్వహించిన ఒకే కుటుంబంలోవున్న ఓటర్లు వేరేచోట ఉంటే వారి నుండి ఫారమ్-8 తీసుకొని ఒకే డోర్ నంబర్‌లో చేర్చడానికి చర్యలు తీసుకోవాలని టీడీపీ ప్రతినిధులు ఎన్.విజయభాస్కర్, నూతేటి వెంకటేశ్వర్లు కోరారు. ఈ సమావేశంలో ఏఈఆర్‌వోలు మహబూబ్‌బాషా, అనీల్‌కుమార్, చంద్రశేఖర్, నరేష్‌కుమార్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్, సీనియర్ సహాయకులు అశ్వర్థనారాయణ, సీపీఎం పార్టీ ప్రతినిధి రంగారెడ్డి, సీపీఐ పార్టీ ప్రతినిధి చెన్నరాయుడు, బీజేపీ ప్రతినిధి ధనుంజయ ఆచారి, బాలకృష్ణ, జనసేన పార్టీ ప్రతినిధి అచనాల కేశవ తదితరులు పాల్గొన్నారు.

## కనేకల్లు ముజ్జుని సన్మానించిన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

కనేకల్లు,జూన్ 18 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గంలో జరిగిన క్రికెట్ పోటీలను సమర్థవంతంగా అమలుపరిచి విజయవంతంగా జరుపుకోవడానికి కారకులైన తెలుగు యువత షేక్ ముజ్జును రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు కాలువ శ్రీనివాసులు మరియు కాలువ భరత్ సేవా కప్పి ఘనంగా సన్మానించారు. రాయదుర్గం నియోజకవర్గం కనేకల్ మండలం కేసీఎల్ 2 కాల్వ శ్రీనివాసులు తనయుడు యువ నాయకుడు కాల్వ భరత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్ సక్సెస్ కావడంతో టోర్నమెంట్ నిర్వహించిన మేనేజ్మెంట్ కనేకల్ షేక్ ముజ్జు తెలుగు అధ్యక్షులు ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు మరియు యువ నాయకుడు కాల్వ భరత్ రాయదుర్గంలో సన్మానించారు. ఈ సందర్భంగా కనేకల్ నందు షేక్ ముజ్జును పలువురు నాయకులు అభినందించారు.

## డీఎస్సీ పరీక్ష తేదీల్లో స్వల్ప మార్పు.

20.21 జరగాల్సిన పరీక్షలు జులై 1, 2 వ తేదీలకు మార్పు.

కొత్తచెరువు జూన్ 18 ప్రభాతవార్త.

రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 20, 21వ తేదీ జరగవలసిన డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయడం జరిగిందని డీఈవో జి కృష్ణప్ప ఓ ప్రకటనలో తెలిపారు ఈ పరీక్షలు జూలై 1, 2 తేదీలలో నిర్వహించబడతాయి మార్పు చేసిన పరీక్షా కేంద్రాలు పరీక్ష హాల్ టికెట్లు ను https//apdsc.appfas.in వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని డిఇఒ సూచించారు డీఎస్సీ పరీక్ష రాసే అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించగలరని తెలిపారు.

## తల్లులతో కిటకిటలాడుతున్న బ్యాంకులు, పోస్టాఫీసు

- తల్లికి వందనం డబ్బు డ్రా చేసుకోవడానికి ఎగబడుతున్న వైనం



ఉరవకొండ పోస్టాఫీస్‌లో తల్లికి వందనం డబ్బులు డ్రా చేసుకోవడానికి ఎగబడుగున్న విద్యార్థుల తల్లుల దృశ్యాలు



ఉరవకొండ, జూన్ 18 ప్రభాతవార్త

విద్యార్థుల తల్లులతో ఉరవకొండ ప్రాంతంలోని బ్యాంకులు, పోస్టాఫీసు కిటకిటలాడుతున్నాయి. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సూపర్-6 హామీల అమలులో భాగంగా అధికారం చేపట్టి ఏడాదైన సందర్భంగా, నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై పాఠశాలలు పునః ప్రారంభమైన రోజు తల్లికి వందనం పథకం అమలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇంట్లో చదువుకొంటున్న ఎంతమంది పిల్లలుంటే అంత మందికీ కూడా పాఠశాలల మెయింటనెన్స్ చార్జీ 2వేలరూపాయలు మినహాయించి ఒక్కొక్కరికి 13,000 రూపాయల వంతున తల్లుల బ్యాంకుఖాతాల్లో జమచేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఖాతాల్లో జమఅయిన డబ్బులను డ్రా చేసుకోవడానికిగాను తల్లులు గతవారంరోజులుగా బ్యాంకు, పోస్టాఫీస్‌కు వస్తుండటంతో కిటకిటలాడుతున్నాయి. ఉదయంనుండి సాయంత్రంవరకు ఒకేరద్దీ కొనసాగుతోంది. తల్లికివందనం డబ్బులతో అనేకమంది తల్లులు పిల్లలకుపాఠశాల్లో చేర్చడానికి అవసర వస్తువులు పుస్తకాలు, ఇతరత్రా స్టేషనరీతోపాటు యూనిఫారమ్‌లు, సైకిళ్ళు, ఇతరత్రా గృహోపకరణాలను కొనగోలు చేస్తుండటంతో ఫర్నీచర్, బట్టలు, మొబైల్ దుకాణాలుసైతం కిటకిటలాడుతున్నాయి.

# మహిళలు, దళిత, గిరిజనులకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమిస్తూనే ఉంటాం

- కలెక్టరేట్ దగ్గర విద్యార్థి ప్రజా సంఘాల ఐక్యవేదిక.. ఆధ్వర్యంలో మహాధర్నా - మద్దతు తెలిపిన వివిధ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు



జె.సి.కి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



ఎంపి అంబికా లక్ష్మినారాయణకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త బ్యూరో**

మహిళలు, దళిత, గిరిజనులకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమిస్తూనే ఉంటామని, మహిళలపై అత్యాచారాలు, హత్యలను ఖండిస్తూ అనంతపురంలో సంగమేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వకలెక్టరేట్ దగ్గర విద్యార్థి ప్రజా సంఘాల ఐక్యవేదిక.. ఆధ్వర్యంలో మహాధర్నాను నిర్వహించారు. ఈ ధర్నాకు వివిధ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలిపాయి. రాష్ట్రంలో దళిత, మైనర్ బాలికల మీద జరిగిన అత్యాచార, హత్య ఘటనలో, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో మహిళలు, దళిత, గిరిజనుల మీద జరుగుతున్న దాడులను హత్యలను ఖండిస్తూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ మహాధర్నాను పెద్ద ఎత్తున నిర్వహించారు. అలాగే జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మినారాయణ వినతి పత్రం ఇస్తూ సమస్య తీవ్రతను వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని సమస్యను పరిష్కరిస్తూ నిందితులను కఠినంగా శిక్షిస్తూ, బాధితులకు చేయూతనివ్వాలని ప్రజా సంఘాల నాయకులు మీడియా ముఖంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు పలు డిమాండ్లను చేశారు. దాడులకు, అత్యాచారాలకు, హత్యలకు కారుకులైన నిందితులను కఠినంగా శిక్షించాలి, అత్యాచారాలకు కారణమవుతున్న అశ్లీల చిత్రాలు, నెట్ కంటెంట్లను, పాశ్చాత్య విష సంస్కృతిని వెంటనే నిషేధించాలి, ప్రభుత్వం వెంటనే మద్యం నిషేధాన్ని ప్రకటించి అమలు చేయాలి, బాధిత కుటుంబాలకు తక్షణ సహాయార్థం ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని తదితర డిమాండ్లను చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సాకే హరి, రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకులు మొండి వెంకటేష్, సామాజిక న్యాయ వేదిక జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప, పౌరస హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, ప్రజా కళామండలి నాయకులు విజయ్, బీసీ యువసేన నాయకులు చంద్రచర్ల హరి, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, సహాయ కార్యదర్శి పి.కిష్ట పట్టణ పేదల సంఘం నగర అధ్యక్షుడు వీరనారప్ప, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కొడవండ్ల నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకుడు చెన్నకేశవులు, విఎన్ఐవి రాష్ట్ర అధ్యక్షులు టీ.బి.రామన్న, హరి, పిడిఎస్యు జిల్లా కోశాధికారి బండారు శంకర్, ఉదయ్, నాయకులు తేజ, దావీదు , కుమార్ నాగరాజు సాంబ రఘునాథ్ రెడ్డి, జిలాన్, సత్తార్, ఓబులమ్మ, దాదు బి.నాగరత్నమ్మ వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ప్రభుత్వం విద్యార్థినీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది

- ఇష్టపడి కష్టపడి చదవండి : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



స్వాగతం పలుకుతున్న విద్యార్థినీలు

**శింగనమల, జూన్ 18 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థినీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, మీరు ఇష్టపడి కష్టపడి చదవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెజిబివి టైప్-4 హాస్టల్ను ప్రారంభించారు. అనంతరం ఆమె విద్యార్థినీలతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థినీలకు అనుకూలంగా ఉండాలని పాఠశాల ఆవరణంలోనే హాస్టల్ సైకర్యం కల్పిస్తోందని, సుదూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థినీలకు ఇబ్బందులు లేకుండా స్థానికంగానే ఉంటూ వారి చదువును కొనసాగించడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. క్రమ బద్ధంగా చదవండి, ప్రతి అంశంపై అవగాహన పెంచుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు సూచించారు. ఆమెతోపాటు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు, ఆర్డిఓ కేశవనాయుడు, టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి రామలింగారెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్బాబు, ఎస్ఎస్ఎ ఏపిసి శైలజా, మాజీ జడ్పిటిసి శాలిని, టిడిపి జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, ఎంఈఓ నరసింహరాజు, తహశీల్దారు శేషారెడ్డి, ఎంపిడిఓ భాస్కర్, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, మాజీ మండల కన్వీనర్ చిదంబరదొర, బిజెపి మండల కన్వీనర్ ఓబిరెడ్డి, మాజీ మ ండల కన్వీనర్ చితంబరదొర, గోరంట్ల మారుతినాయుడు, సి.వెంకటేష్, మాసుల్ చంద్రమోహన్, ఆయకట్టు ప్రెసిడెంట్ బోయ సత్యనారాయణ, మట్లగొంది అనిల్, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐ.టి.అప్లికేషన్స్ అమలులో ప్రతిభావంతంగా పనిచేస్తున్న పోలీస్ టెక్నికల్ టీంకు ప్రోత్సాహకాలు

-25 మంది పోలీస్ ఐ.టి కోర్ టీం సిబ్బందికి స్మార్ట్ వాచ్లు అందచేసిన జిల్లా ఎస్పి

**అనంతపురం కలెక్టరేట్ జూన్ 18 ప్రభాతవార్త**



సిబ్బందికి స్మార్ట్ వాచ్ అందచేస్తున్న ఎస్పి జగదీష్

జిల్లాలో ఇటీవల నిర్వహించిన కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షల్లో మంచి విధులు నిర్వర్తించిన టెక్నికల్ సిబ్బంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కోసం జిల్లా పోలీసుశాఖ దాదాపు 12 ఐ.టి అప్లికేషన్లు అమలు చేస్తోంది. వీటిలో సి.సి.టి.ఎన్.ఎస్, మీ సేవ, స్మార్ట్ పోలీస్, ఐరాడ్, ఈ చలానా, తదితర అప్లికేషన్లు ముఖ్యమైనవని జిల్లా ఎస్పి జగదీష్ తెలిపారు. జిల్లాలో ఈ అప్లికేషన్ల అప్డేషన్లో జాప్యం లేకుండా రాష్ట్ర స్థాయిలో పోటీ పడే విధంగా మానిటర్ చేయడంలో పోలీస్ టెక్నికల్ టీం ప్రతిభావంతమైన విధులు నిర్వర్తిస్తోంది. అంతేకాకుండా ఐదు నెలల క్రితం స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల సర్టిఫికెట్స్ పరిశీలన, బయోమెట్రిక్ తీసుకోవడంతో పాటు ఎత్తు, చాతీ, తదితర ఫిజికల్ మెజర్ మెంట్స్, 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. ప్రతీ ఈవెంట్ వద్ద ఏమాత్రం జాప్యం జరుగకుండా టెక్నికల్ సిబ్బంది అప్ డేషన్ చేస్తూ మంచి పని తీరు కనపరిచారు. జిల్లాలో ఐ.టి.అప్లికేషన్స్ అమలు చేయడంలో ప్రతిభావంతంగా పని చేయడం పట్ల జిల్లా ఎస్పి పి.జగదీష్ అభినందిస్తూ టెక్నికల్ సిబ్బందికి స్మార్ట్వాచ్లు అందచేశారు.

# పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో యోగాంధ్ర



యోగాను నిర్వహిస్తున్న దృశ్యాలు

**అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం ఆలమూరు రోడ్లోని పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి అనంతపురం నియోజకవర్గ శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డితో పాటు ఇతర నగర ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా విద్యార్థులకు కిట్లు పంపిణి



కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కూడేరు, జూన్ 18 ప్రభాతవార్త**

మండలంలోని పి.నారాయణపురం గ్రామంలో బుధవారం రోజున ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవన్న, టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శీనప్పన్న ఆదేశాల మేరకు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి సూచనలతో గ్రామ సర్పంచ్ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యామిత్ర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం ఉచితంగా స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు, షూస్ అందిస్తోందని తెలిపారు. తల్లికి వందనం పథకం అమలుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయాధికారిని కలిసిన కొర్రకోడు టీడీపీ నాయకులు



అగ్రికల్చర్ ఆఫీసర్ శుభకర్ని కలిసి శాలువాతో సన్మానిస్తున్న దృశ్యం

**కూడేరు, జూన్ 18 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొర్రకోడు గ్రామ టీడీపీ నాయకులు, రైతులు కొత్తగా వచ్చిన అగ్రికల్చర్ ఆఫీసర్ శుభకర్ని కలిసి శాలువాలు పూలమాలలతో సన్మానించారు. వ్యవసాయ అధికారిని కలిసిన సందర్భంలో వారు తమ సమస్యలను, సూచనలను తెలియజేయడానికి వచ్చామని సాధారణంగా రైతులు వ్యవసాయ సంబంధిత సమస్యలు, పంటల సాగు, ఎరువులు, పురుగుమందులు, లేదా ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించి వారిని వ్యవసాయంలో నష్టపోకుండా వ్యవసాయ మెలకువలు తెలపాలని కోరారు. అలాగే రైతులు తమ పంటలకు సంబంధించిన సమస్యలు, తెగుళ్ళు, వ్యాధులు లేదా ఇతర సమస్యల గురించి వ్యవసాయ అధికారుల నుండి సలహాలు అడిగితే వారికి మార్గదర్శకత్వం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈడిగ రామ్మోహన్, వడ్డే ప్రశాంత్, నల్లప్ప నాయుడు ఏకల, దాసరి బుదిగిమ్మ, ఈడిగ ఆంజనేయులు, ఆర్కే లోకేష్, నందీశ్వర్, అగ్రికల్చర్ అసిస్టెంట్లు చిన్నా,రాజు నాయక్ పాల్గొన్నారు.

# నేటి నుంచి డిగ్రీ అడ్మిషన్స్ కోసం హెల్ప్ డెస్క్

**అనంతపురం న్యూటౌన్, జూన్ 18 ప్రభాతవార్త**

వచ్చే విద్యా సంవత్సరంకు సంబంధించి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి జరిగే అడ్మిషన్ల ప్రక్రియపై విద్యార్థుల అవగాహన కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 19 నుంచి అడ్మిషన్ల ప్రవేశాలు జరిగే వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు హెల్ప్ డెస్క్ అందుబాటులో ఉంటుందన్నారు. నూతన విద్యా విధానాన్ని అనుసరించి ఈ విద్యా సంవత్సరంలో ఆర్ట్స్ కళాశాలలో 41 డబుల్ మేజర్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కోర్సులపై విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చేతులు మీదుగా విద్యాసామాగ్రి పంపిణీ



విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**శింగనమల, జూన్ 18 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చేతులు మీదుగా డా.సర్వేపల్లి రాధకృష్ణన్ విద్యా మిత్ర పాఠశాల కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో తమ బిడ్డలను బడికి పంపే ప్రతి తల్లి సంతోషంగా ఉండాలని ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం 15000వేలు రూపాయలు చొప్పున అందిస్తున్నామని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన కిట్లను సరఫరా చేస్తున్నామని అందులో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగు, బట్టలు, షూలు, సాక్సులు, బెల్టు అన్ని రకాల వస్తువులు నాణ్యమైనవి అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఏపిసి శైలజా, ఏంఈఓ నరసింహరాజు, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, మాజీ జడ్పిటిసి శాలిని, టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, గోరంట్ల మారుతినాయుడు, సి.వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ చితంబరదొర, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ, పెరవలి సురేష్, ఆ పార్టీ నాయకులు, కెజిబివి పాఠశాలల చైర్మన్ పెద్దక్క, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పర్యవేక్షణపై డిపిఒ ఆకస్మిక తనిఖీ



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న డిపిఒ నాగరాజునాయుడు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 18 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కేంద్రానికి అనుగుణంగా వున్న గ్రామపంచాయతీలో బుధవారం పంచాయతీ పారిశుద్ధ్యంపై జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనంతపురం రామ్నగర్లో డిపిఓ కార్యాలయంలో పంచాయతీ అధికారి నాగరాజునాయుడు ప్రభాతవార్తకు పలు అంశాలను వెల్లడించారు. అనంతపురంకు అనువుగానున్న మండలంలోని రుద్రంపేట గ్రామపంచాయతీ, కురుగుంట గ్రామ పంచాయతీల్లో తనిఖీలు చేశామన్నారు. ఇంటింటి నుండి గార్బేజ్ కలెక్షన్లో భాగంగా ఉదయం 6 గంటలకు పంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. చెత్తను ప్రతిరోజు ఇంటింటి నుండి సేకరించాలని, సేకరించిన చెత్తను ఎస్డబ్ల్యూపిసిల వేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని ప్రతిరోజు క్రమం తప్పకుండా కార్మికులు చేయాలని, ఆయా గ్రామ కార్యదర్శులు ప్రభుత్వ ఆదేశాల మేరకు పనిచేయాలని ఆయన తెలియచేశారు.

# అనధికార లేఔట్లపై అహుడ చర్యలు



అనధికార లేఔట్ లో రాళ్లను తొలగిస్తున్న అహుడా, పంచాయతీ కార్యదర్శులు

**అనంతపురం వైద్యం జూన్ 18 ప్రభాతవార్త**

అహుడ పరిధిలో అనుమతులు లేకుండా వేసే అనధికార లేఔట్ల విషయంలో ఉపేక్షించబోమని అహుడా చైర్మన్ టిసి వరుణ్, వైస్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ స్పష్టం చేశారు. బుధవారం అహుడ ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్ చౌదరి లు నారాయణపురం, నరసనాయునికుంట, కక్కలపల్లి,సోమలదొడ్డి పంచాయతీలలో సర్వే నెంబర్లు 104 202, 142 145, 111 117,113,121,124 126,191, 183,62 లలో వేసిన లేఅవుట్లలో పంచాయతీ కార్యదర్శులతో కలిసి అనధికారికంగా వేసిన లేఅవుట్ రాళ్లను తొలగించారు. తక్షణమే ఆయా లేఔట్ల యజమానులు అహుడ అనుమతులు తీసుకొనని పక్షంలో తదుపరి చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

# నేటి నుంచి కేంద్ర బృందం పర్యటన





సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ స్థాయి పర్యవేక్షణ కమీటి బృంద సభ్యులు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 18 ప్రభాతవార్త**

నగరంలోని డ్వామా కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం జాతీయ స్థాయి పర్యవేక్షణ కమీటి బృంద సభ్యులు ఎంఓఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నవనీత దాస్, నాబార్డ్ సీనియర్ పరిశోధకులు డా.సి.వెంకిటేశ్వరన్ సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.సలీం భాషా ఎంజీఎన్ఆర్ఇజీఎ నిధులచే అమలవుచున్న పనుల వివరాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమన్వయ అధికారులచే క్షేత్ర స్థాయిలో అమలవుచున్న పనుల వివరాలను సమీక్షించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు కేంద్ర బృంద సభ్యులచే ఎంపిక చేయబడిన యల్లనూరు మండలము లో చింతకాయమంద మల్లాగుండ్ల గ్రామపంచాయితీలు మరియు అనంతపురము మండలము లో అనంతపురము రూరల్ కందుకూరు గ్రామపంచాయితీల లో పర్యటించి లీబివిలినిబితి నిధులతో అమలవుచున్న పనులను మరియు వాటి యొక్క ప్రయోజనాలను నేరుగా లబ్దిదారులతో చర్చించి, సంబంధిత అధికారులచే ఖర్చు వివరములు మరియు రికార్డుల పరిశీలిస్తారు. కావున జిల్లా స్థాయి అధికారులు కేంద్ర బృందం పర్యటనకు హాజరై బృంద సభ్యులకు తగిన సమాచారము అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడి, గృహ నిర్మాణ శాఖ పీడీ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, ఇరిగేషన్ ఎస్ ఈ, హార్టికల్చర్ పీడీ, ఐసిడిఎస్ పిడి, సిరికల్చర్ డిడి, ఫిషరీస్ డిడి, గ్రౌండ్ వాటర్, ఫారెస్ట్ డీఎఫ్ఓ తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తాం

- రక్తదాన శిభిరంలో చీఫ్ మేనేజర్ హరి ప్రసాద్



రక్తదానం చేస్తున్న స్టేట్ బ్యాంక్ సిబ్బంది

**కదిరి, జూన్ 18 ప్రభాతవార్త**

దేశంలోనే అగ్రగామి బ్యాంకు స్టేట్ బ్యాంక్ అని ఈ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానికి మా వంతు కృషి చేస్తామని స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ హరి ప్రసాద్ పేర్కొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కదిరిలోని మెయిన్ బ్రాంచ్లో బుధవారం నాలుగు శశాఖల సిబ్బంది ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం నిర్వహించారు. కార్యక్రమానికి సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మ ఏనేజర్లు వెంకటేష్, కుమార్, సుజిత, రీజనల్ కార్యాలయం సిబ్బంది శశిధర్కుమార్, ఇషాక్, నాయక్, సుధీర్కుమార్, బ్యాంక్ వాల్ యువర్ సోషల్ వర్కర్ కొమ్ము విజయ్భాస్కర్, బ్యాంకు సిబ్బంది, ఖాతాధదారులు పాల్గొన్నారు.

# సీతారాముల గుడికి విరాళం



విరాళాలు అందజేస్తున్న కనుమిరెడ్డి ప్రహ్లాద రెడ్డి

**నల్లచెరువు జూన్ 18 ప్రభాతవార్త**

నల్లచెరువు మండలంలోని గ్రామ ప్రజల సహకారంతో నూతనంగా నిర్వహించబడుతున్న సీతారాముల గుడి నిర్మాణం కొరకు కనిమిరెడ్డి రామకృష్ణారెడ్డి, ప్రసున్నాంబ గార్ల కుమారుడు కనిమిరెడ్డి ప్రహ్లాద రెడ్డి కుటుంబ సభ్యులు సీతారాముల వారి గుడి నిర్మాణం కొరకు 50, 116 ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు ఆలయ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఏనుగొండ దశరథ రామయ్య నాయుడు, పడుచూరి నగేష్ కుమార్, కె వెంకటరమణ రెడ్డి,బాబు రెడ్డి, అల్లాపల్లి రామాంజనేయులు, ఓబులప్ప, వేమయ్య, లక్ష్మీనారాయణ, ఎస్పీ వెంకటరమణ. కృష్ణమూర్తి. పోలీసు చిన్న రెడ్డప్ప. తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతుల్లోనూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం పట్ల ఎంఇఎఫ్ హర్షం



కేక్ను కట్ చేస్తున్న ఎంఇఎఫ్ నేతలు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 18 ప్రభాతవార్త**

ఉద్యోగుల పదోన్నతుల్లోనూ ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ జీవో నం.19 విడుదల చేసింది. ఇటీవల ఎంఆర్పిఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలోని ఎమ్మార్పిఎస్, ఎంఇఎఫ్ ప్రతినిధి బృందం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్కి, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నాయక్కి చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల సంతోషం ప్రకటిస్తున్నామన్నారు. ఈమేరకు ఎంఈఎఫ్ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి, సీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకోవడం జరిగింది. విద్యా ప్రవేశాలు, ఉద్యోగ నియామకాలతోపాటు పదోన్నతుల్లోనూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని పోరాడిన మంద కృష్ణమాదిగ గారికి అభినందనలు. మంద కృష్ణ మాదిగ విజ్ఞప్తి మేరకు మాదిగ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలుపుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదములు. ఈ ఉత్తర్వులు రాక ముందే విద్యాశాఖలో జరిగిన పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి, మాదిగ ఉద్యోగులకు సమన్యాయం చేసిన ఘనత విద్యాశాఖామంత్రి నారాలోకేష్కి దక్కుతుంది. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీచర్ల పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం వల్ల వందలాదిమంది మాదిగ సామాజిక వర్గ టీచర్లకు పదోన్నతులు లభించాయి. అనంతపురం జిల్లాలో పదోన్నతుల్లో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం వల్ల 26 మంది మాదిగ సామాజిక వర్గ టీచర్లకు పదోన్నతులు లభించాయని, ఈ సందర్భంగా వారందరి తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, జిల్లా కోశాధికారి దేవర పులన్న, నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ, జిల్లా ఉపాధ్యక్షులు రొక్కరూకల శ్రీనివాసులు, నాయకులు ఎ.గోవిందు, మీసాల రామ్మూర్తి పాల్గొన్నారు.

# ఏఎన్ఎంల బదిలీ

**అనంతపురం వైద్యం జూన్ 18 ప్రభాతవార్త**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పనిచేస్తున్న 122 మంది ఏఎన్ఎం ల బదిలీ సీనియార్టీ ప్రకారం వారు ఎంచుకున్న స్థానాలకు బదిలీ చేశామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి తెలిపారు. గ్రేడ్ 3 ఏఎన్ఎం బదిలీకి సంబంధించిన విధి విధానాలు ఖరారు కానందున వారి బదిలీ ప్రక్రియ తాత్కాలికంగా నిలుపుదల చేశామని ,బదిలీ అయిన ఉద్యోగులు ఈ నెల 20వ తేదీలోగా తమ స్థానాలలో రిపోర్ట్ చేసుకోవాలని ఆదేశించారు.

**CHANGE OF NAME**

I, MUNIKKA GARI SUBHASHINI (Old Name) w/o MUNIKKA GARI POTHI REDDY H.NO. 26-4-609/1-2, Sadashiva nagar, Hindupuram, Sri Satya Sai District. Changing my name from MUNIKKA GARI SUBHASHINI (old Name) to **SUBHASHINI GOVINDAREDDY.** Hence forth I am being Called as **[SUBHASHINI G]**

కెనరా బ్యాంక్ Canara Bank

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెపిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్సి రోడ్డు, వాణి నగర్, అలిపిరి, తిరుపతి-517501. ✆ 7901626759

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**

**REDEMPTION NOTICE**

**టు:**

**శ్రీ ఉదయగిరి చంద్ర శేఖర్, తండ్రి : ఉదయగిరి వెంకటేశులు,** హెచ్ నెం.7-130, పులిటిమ్మారెడ్డిపల్లి గ్రామం, ముద్దినారాయణపల్లి పోస్ట్, కళ్యాణదుర్గం మండలం, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్-515787.

**మరొక చిరునామా : శ్రీ ఉదయగిరి చంద్ర శేఖర్, తండ్రి : ఉదయగిరి వెంకటేశులు,** ఫ్లాట్ నెం.401, 5వ అంతస్తు, KV గోల్డ్ ఫేజ్ అపార్ట్మెంట్లు, వార్డ్ నెం.4, బ్లాక్ నెం.21B, శ్రీ పొట్టి శ్రీరాములు స్కూల్ ఎదురుగా, 1వ రోడ్డు, అనంతపురం-515001.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్, తిరుపతి యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత/సంస్థ **శ్రీ ఉదయగిరి చంద్ర శేఖర్** వారిని బకాయి **తేది.07.03.2024** నాటికి **రూ.24,82,469.73/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల అరవై తొమ్మిది రూపాయల డెబ్బై మూడు పైసలు మాత్రమే)** మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి **07.03.2024** వ తేదిన **చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 15.05.2024** న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం **తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును సాక్షి మరియు **ది హిందూ** వార్తాపత్రికలలో **తేది.21.05.2024** న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు **తేది.31.05.2025** నాటికి చెల్లించవలిసిన బకాయి **రూ.28,27,224.83/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల ఇరవై నాలుగు రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 09.06.2025, ప్రదేశం: తిరుపతి | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# రైతుల సంక్షేమమే లక్ష్యం

- రాయితీతో అందచేసిన వ్యవసాయ యంత్ర పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- ఎంపి అంబికా లక్ష్మినారాయణ- జిల్లాలో 1,070 మంది రైతులకు 50 శాతం రాయితీతో రూ.2.29 కోట్ల వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేత - జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ


మెగా చెక్కును అందచేస్తున్న ఎంపి, జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయాధికారి

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 18 ప్రభాతవార్త**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని, రాయితీతో అందచేసిన వ్యవసాయ యంత్ర పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ కింద వ్యవసాయ యంత్ర పరికరాలను రాయితీతో పంపిణీ చేసే కార్యక్రమంలో ఎంపి అంబికా లక్ష్మినారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే అనంతపురం జిల్లా రైతులపై వున్న అభిమానంతో హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని, దాదాపు 3 వేల కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రైతులు సంతోషంగా వుండాలనే ఆలోచనతో, వారి సంక్షేమమే లక్ష్యంగా రాయితీతో 1,070 మంది రైతులకు వ్యవసాయ యంత్ర పనిముట్లను అందిస్తున్నామన్నారు. తొలకరి జల్లులు పడగానే రైతన్నల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలు జమ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని, దానిని ఈ నెలాఖరులోగా అమలు చేస్తామన్నారు. కరువుకాటకాలతో వున్న అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేసుకోవాలని, రైతులంతా ధైర్యంగా వుండాలన్నారు. రాయితీతో అందచేస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ కింద రాయితీతో అందచేస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న, సన్నకారు రైతులకు వ్యక్తిగతంగా 50 శాతం ఇవ్వడానికి 2.29 కోట్ల మెగా చెక్కును రైతులకు ఎంపి, జాయింట్ కలెక్టర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా పరిషత్ సిఇఒ శివశంకర్, ఆగ్రోస్ డిఎం ఓబుళపతి, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, లబ్దిదారులు పాల్గొన్నారు.


యంత్ర పనిముట్లను పరిశీలిస్తున్న దృశ్యం

# కూటమి పాలనలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

- ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు - సోషల్ మీడియా జోలికి వెళ్లి భవిషత్ నాశనం చేసుకోవద్దు.- విద్యార్థులకు శాసనసభ్యులు కాలవ హితవు.


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ

**రాయదుర్గం,/ రాయదుర్గం టౌన్ జూన్ 18 ప్రభాతవార్త**

విద్యార్థి దశలోనే లక్ష్య సాధనతో పాటు సమాజం పట్ల బాధ్యత, విలువలు అలవర్చుకోవాలని విద్యార్థి లోకానికి శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు హితోపదేశం చేశారు. ప్రతిభావంతులకు సమాజం ద్వారా తగిన ప్రోత్సాహం కూడా అవసరమని పేర్కొన్నారు. రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బుధవారం విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... రాయదుర్గం ప్రాంత వెనుకబాటుతనంతో కొందరు మధ్యలోనే చదువులకు స్వస్తి చెపుతున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. ప్రతిభావంతులు సమాజానికి ఉపయోగపడేలా వారి చదువులు కొనసాగించేలా తమవంతు సహకారం అందించాలన్నారు. అప్పుడే వారు అనుకొన్న లక్ష్యాలను చేరుకొని సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇస్తారన్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందుల్లో చెతోడు వాతొడుగా ఉండాలన్నారు. మంచి ప్రతిభ ఉన్నా ఇద్దరు అమ్మాయిలు చదువుకోవటానికి ఇబ్బందిగా ఉందని తనను కలిశారన్నారు. తప్పకుండా వారి చదువుకు అవసరమైన అన్ని ఏర్పాట్లుచేస్తానని వారికి హామీఇచ్చానన్నారు. సమాజంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలన్నా, విదేశాల్లో ఉన్నత చదువులకు వెళ్లాలన్నా విద్యచాలా అవసరమన్నారు. విద్యవిలువ తెలుసుకాబట్టే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యవ్యవస్థలో విప్లవాత్మక మార్పునకు శ్రీకారం చుట్టారన్నారు. సిబిఎస్సీ సిలబస్ ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించటానికి మార్గం సుగమమైందన్నారు. విద్య ప్రమాణాలు మెరుగుపరచటానికి విద్య విధానంలో మార్పులు తేస్తున్నారన్నారు. యేటువంటి రాజకీయ జోక్యం లేకుండా ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి పారదర్శకంగా చేశారాన్నారు. త్వరలోనే డిఎస్సి ద్వారా దాదాపు 16500 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయబోతున్నారని వివరించారు. గ్రామీణ ప్రాంతా నుండి వచ్చే ఇంటర్ విద్యార్థుల ఇబ్బందులు గుర్తించి డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. నేడు చాలా మంది కడుపు నిండుగా ఆరోగ్యకరమైన, రుచికరమైన భోజనంతో ఆకలి తీర్చుకోగలుగుతున్నారన్నారు. కళాశాల అభివృద్ధికి ఎప్పుడు తనవంతు సహకారం తప్పక ఉంటుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, వసతులకు ఉపయోగించుకొని ప్రతిభావంతులై ఉన్నంత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. మీ చదువులకు అవసరమైన సమాచారం మినహా ఇతరత్రా విషయాల్లో సోషల్ మీడియా జోలికి వెళ్లొద్దని హితవు పలికారు. అనవసర అంశాల్లో వివాదాలకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏకాగ్రతతో శ్రద్ధగా చదువుకొని ఈ ప్రాంతాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, మాజీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ టి.హనుమంతు, కౌన్సిలర్ ప్రశాంతి, బండి భారతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు, విద్యా మిత్ర కిట్లు పంపిణీ..


విద్యార్థుల భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**మొదటిపేజీ తరువాయి...** పేరుతో విద్యార్థులకు కిట్ సరఫరా చేస్తోందన్నారు. ఇప్పుడు నాణ్యమైన విద్య కానుక కిట్లు కూడా అందిస్తున్నామని.. పిల్లలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో ఏ సమస్యలుఉన్నా పరిష్కరించేందుకు మేము ముందుంటామని.. ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే మాత్రం చర్యలు తప్పవన్నారు...తల్లికి వందనం గురించి మాట్లాడే అర్హత మీకు లేదు, సూపర్ సిక్స్ పథకాల అమలుతో వైసీపీ నేతలు ఏంచేయాలో దిక్కుతోచక నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని వైసీపీ నాయకులపై ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో నగదు జమకావటంతో విమర్శలు చేసిన నాయకులు ఇప్పుడు మొహం ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. రాష్ట్రంలో తమ బిడ్డల్ని బడికి పంపే ప్రతి తల్లి సంతోషంగా ఉందని.. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న అందరికీ 15వేల రూపాయల చొప్పున సాయం అందిస్తున్నామన్నారు. అందులో పాఠశాల నిర్వహణకు తీసుకుంటున్న రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం తల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్ రెడ్డి నేడు తల్లికి వందనం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే అది కూడా కుటుంబంలో ఒక్కరికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు, కుటుంబంలో ఎంతమంది ఉన్న తల్లికి వందనం ఇస్తోందన్నారు. పిల్లల స్కూలు ఫీజు కోసం అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా నారా లోకేష్ తల్లికి వందనం కార్యక్రమాన్ని తల్లులకు అందిస్తున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో ఈ పథకం కోసం కేవలం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే.. కూటమి ప్రభుత్వం రూ.10 వేల కోట్లు మేర ఖర్చు చేస్తోందన్నారు. ఇలా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంటే ప్రజల్లో ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తోందోనన్న ఆందోళన వైసీపీ నాయకుల్లో కనిపిస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇప్పటికీ మీ కుట్ర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు, ఈ కార్యక్రమంలో, టిడిపి సీనియర్ నాయకులు, ఎల్ నారాయణ చౌదరి, మండల కన్వీనర్, ముత్యాల రెడ్డి, హిందూపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు, దండు ఓబులేసు, టిడిపి నాయకులు కార్యకర్తలు, మండల అధికారులు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధితో పాటు స్మశాన వాటికను కూడా అభివృద్ధి చేసి చూపుతా

- సమాధుల తొలగింపుపై అపోహలు వద్దు
- బయటపడ్డ అస్తికలను శాస్త్రోక్తంగా గంగలో కలుపుతాం
- మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి


సమాధుల తొలగింపు పనులను పరిశీలిస్తున్న జె.సి

**తాడిపత్రిటౌన్, జూన్ 18 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ అభివృద్ధితో పాటు హిందూ స్మశాన వాటికను కూడా అభివృద్ధి చేసి సుందరీకరణ పనులను ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది ఒడ్డున వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం సమీపంలోని హిందూ స్మశాన వాటికలోని సమాధుల తొలగింపు పనులను పూజా కార్యక్రమాలతో జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. రెండు హిటాచీలు, ట్రాక్టర్ల సహాయంతో సమాధులను తొలగించి వాటి స్థానాల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న తాడిపత్రిలో చనిపోయిన వారి పార్థివదేహాలను పూడ్చేందుకు స్థలం తక్కువ వస్తున్న తరుణంలో సమాధుల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో స్మశాన వాటికలో పార్థివదేహాలను పూడ్చేందుకు అనుమతించబోమని జె.సి అన్నారు. చనిపోయిన పార్థివదేహాలను ఖననం చేసేందుకు ఎలక్ట్రికల్ బర్నింగ్ సిస్టంను తీసుకొస్తున్నట్లు ఆయన తెలిపారు. సమాధుల తొలగింపుపై అపోహలు వద్దని శాస్త్రోక్తంగా బయటపడ్డ అస్తికలను కాశీలోని గంగానదిలో కలుపుతామని స్మశాన అభివృద్ధికి హిందువులంతా సహకరించాలని అందరి సహాయ సహకారాలతోనే ముందుకెళతామని ఆయన పేర్కొన్నారు.

# కష్టపడ్డ వారికే పదవులు

-ఎమ్మెల్యే దగ్గుపాటి

- నా కోసం పని చేసినా చేయకపోయినా పదవులు ఉంటాయి
- పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణపై సమావేశం
- జగన్‌రెడ్డి పార్టీ ఇక కనిపించదన్న అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 18 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకుడికి పదవులు వుంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత ఎన్నికలపై రాయల్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. కర్నూలు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్‌చౌదరి, అనంతపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు లక్ష్మినారాయణ, టిడిపి కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర కన్వీనర్ కుమ్మర పోతులయ్య హాజరయ్యారు. అలాగే అర్బన్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా రికార్డు స్థాయి మెజారిటీతో నన్ను గెలిపించారని ప్రతి బూత్‌లో మెజారిటీ వచ్చే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేశారన్నారు. ఇది మీరు ఇచ్చిన విజయమని మిమ్మల్ని ఎప్పటికీ మరువలేనన్నారు. ప్రతి డివిజన్‌లోనూ పదవులపై పోటీ వుంటుందని పోటీ లేని చోట ఏకగ్రీవంగా ఎన్నిక వుంటుందన్నారు. పోటీ వుంటే పార్టీ అధిష్టానానికి పేర్లు పంపుతామన్నారు. ఎన్నికల్లో నాకోసం పనిచేసిన చేయకపోయినా అవన్నీ పరిగణలోకి తీసుకోనని వారు తెలుగుదేశం పార్టీ నాయకుడు అయితే చాలని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి సర్వనాశనం చేశాడని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషిచేసి రాష్ట్రాన్ని మళ్ళీ గాడిలో పెట్టారన్నారు. ఓవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. జగన్ టెక్కలి పర్యటన కేవలం తన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకేనన్నారు. ఎవరైనా పరామర్శకు వెళితే ఇలా మంది మార్బలంతో వెళ్తారా అని ప్రశ్నించారు. జగన్‌కు 11 సీట్లు మాత్రమే వచ్చాయని ఆయన కేవలం పులివెందుల ఎమ్మెల్యే మాత్రమే అన్నారు. కానీ ఆయన ప్రతిపక్ష నేతగా చెప్పుకుంటూ తాను కూడా వున్నానని నిరూపించుకునేందుకు ఇలాంటి బల ప్రదర్శనలు చేస్తున్నారని విమర్శలు చేశారు. మరోవైపు అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ఏ నాయకుడికి అన్యాయం జరగదన్నారు. ప్రస్తుతం సంస్థాగత ఎన్నికల్లో కష్టపడ్డ వారికి మాత్రమే పదవులు వుంటాయని స్పష్టం చేశారు. మరోవైపు జగన్ అసమర్థ పాలన వల్లే రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఏరోజైతే చంద్రబాబునాయుడును అరెస్టు చేశారో ఆరోజే జగన్ పతనం ప్రారంభమైందని త్వరలోనే ఆ పార్టీ భూస్థాపితమవుతుందన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో పార్టీ మరింత బలంగా మారిందని సంస్థాగత ఎన్నికల పరిశీలకులు లక్ష్మినారాయణ, రామ్మోహన్‌చౌదరి, కుమ్మరి పోతులయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాతో మనిషికి మానసిక ఒత్తిడి దూరం

ఆరోగ్యంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం

యోగాంధ్రలో కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, దగ్గుబాటి వెంకట ప్రసాద్





**అనంతపురం, జూన్ 18 (ప్రభాతవార్త బ్యూరో)**

యోగాతోనే మనిషికి ఒత్తిడి తొలగి మానసిక ప్రశాంతత లభిస్తుందని పుట్టపర్తి,అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యేలు పల్లె సింధూరరెడ్డి, దగ్గుబాటి వెంకట ప్రసాద్‌లు పేర్కొన్నారు. అనంతపురం ఆలమూరు రోడ్డు సమీపంలోని పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి గారితో పాటు ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి,దగ్గుబాటి ప్రసాద్‌లు మాట్లాడారు. యోగాతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని అన్నారు. ఈనెల 21న ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో విశాఖపట్నంలో 5 లక్షల మందితో యోగా డే కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తోందని ఇది ప్రపంచ రికార్డుగా చరిత్ర సృష్టించినట్లు తెలిపారు. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లకు మందికిపైగా ఈ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనున్నట్లు తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమం ఏపీ చరిత్ర సృష్టిస్తుందని అన్నారు. యోగాంధ్రతో మనిషి ఆరోగ్యాన్ని పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ సుబ్బారావు మన్మధేశ్వర్‌రెడ్డి రమేష్‌బాబు సంతోష్ కుమార్, శ్రీధర్, ప్రకాష్, చంద్రశేఖర్ రెడ్డి, రఘుతో పాటు ఉద్యోగులు విద్యార్థులు అనంతపురం నగర స్థానిక ప్రజా ప్రతినిధులు, యోగ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# యోగాంధ్రను విజయవంతం చేద్దాం

- మన వారసత్వ సంపదను ప్రపంచానికి చాటుదాం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, జూన్ 18 ప్రభాతవార్త**

యోగాంధ్రను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. యోగాంధ్ర 2025 మహోత్సవాలలో భాగంగా బుధవారం శింగనమల నియోజకవర్గం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ మైదానంలో నిర్వహించిసన సామూహిక యోగా కార్యక్రమంలో ఆర్డిఓ కేశవనాయుడుతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు వ్రావణి శ్రీ మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్రమోదీ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల శ్రేయస్సు కోరుకునే వ్యక్తులు కాబట్టి భారత దేశమంతట యోగాను తీసుకొచ్చి ప్రతి ఒక్కరు రోజులో ఒక గంట యోగా చేసే విధంగా అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతి రోజు మనం ఎన్నో పనుల్లో ఒత్తిడికి గురవుతుంటాం.. యోగా వలన ఏదైనా చిన్న చిన్న సమస్యలు ఉన్నా అవి తొలగిపోతాయని మనిషి ఆరోగ్యవంతంగా తయారవుతారన్నారు. ప్రజలందరూ నిత్య జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ యోగా గురించి తెలియజేసి అవగాహన కల్పించారు. ఈ నెల 21న విశాఖపట్నంలో భారత ప్రధాని నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరు కానున్న యోగాంధ్ర 2025 కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామలింగారెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పరవతేని శ్రీధర్‌బాబు, మాజీ జడ్పిటిసి శాలిని, డిఆర్‌డిఏ పిడి, ఎస్ఎస్ఏ ఏపిసి శైలజా, తహశీల్దారు శేషారెడ్డి, ఎంపిడిఓ భాస్కర్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, జిసి.బాబు, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, గోరంట్ల మారుతినాయుడు, బిజెపి మండల కన్వీనర్ ఓబిరెడ్డి, ఎంఈఓ నరసింహారాజు, కెజిబివి ప్రిన్సిపాల్ గీతారాణి, ఐసిడిఎస్ సిడిపిఓ చల్లా లలిత, డాక్టర్ శంకర్‌నాయక్, సి.వెంకటేష్, మాసుల్ చంద్రమోహన్, కెజిబివి టైఫ్-4 ఇన్‌చార్జ్, టీచర్ శిరీష, ఆరు మండలాల టిడిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


యోగా చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**మొదటిపేజీ తరువాయి...** చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ భూసార పరీక్షలను కేటాయించిన లక్ష్యం మేరకు సాధించాలని సూచించారు. అవసరమైన రైతుల గ్రూపులకు కిసాన్ డ్రోన్‌లను అందచేయాలన్నారు. ఆర్డీటి సేవలు జిల్లాలో పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని కోరారు. రైతులకు విరివిగా రుణాలు అందించేలా చూడాలని, నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందించాలన్నారు. కిసాన్ రైల్‌ను మళ్ళీ ప్రారంభించాలని, ఆర్థిక సంఘం నిధుల కింద జిల్లాపరిషత్‌కు ఇచ్చే 15శాతం నిధులు కొనసాగించేలా చూడాలని కోరారు. జిల్లా పరిషత్‌కు రావాల్సిన వాటర్ యూజర్ చార్జెస్‌ను వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ పథకాలగురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఆయా పథకాల లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులను రుణాలను కట్టమని బలవంతం చేయకుండా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. పిఎం సూర్య ఘర్ పథకం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో దిశ కమిటీ మెంబర్లు గీతాంజలి, వన్నూరుస్వామి, ఆంధ్ర రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, నాబార్డు ఏజిఎం అనురాధ, పబ్లిక్ హెల్త్ ఇఇ ఆదినారాయణ, సిపిఓ అశోక్‌కుమార్, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీంబాష, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డిసిఓ అరుణకుమారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఆర్‌డిఏ పిడి శైలజ, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ శేషాద్రిశేఖర్, ఆర్‌అండ్‌బి ఎస్ఇ రాజగోపాల్, పిఆర్ ఎస్ఇ జహీర్‌అస్లాం, ఆత్మ పిడి మద్దిలేటి, ఏపిఎస్ఆర్టీసి ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని, ప్రకృతి వ్యవసాయం డిపిఎం లక్ష్మానాయక్, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రమణ్యం, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, ఐసిడిఎస్ పిడి నాగమణి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసయాదవ్, సర్వే ఏడి రూప్లనాయక్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, రెడ్స్ ఎన్జీఓ భానుజ, ఆయా శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం పట్టణంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాదయాత్ర....

ప్రజల ఆశీస్సులతో మంత్రి బాధ్యతలకి సంవత్సరం పూర్తి...!

ప్రతి గడపకు ప్రభుత్వం - ప్రతి వ్యక్తికి అభివృద్ధి అనే లక్ష్యంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాదయాత్ర.

**ధర్మవరం రూరల్ జూన్ 18 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఏడాది నిండుతున్న సందర్భంగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోసారి ధర్మవరం పట్టణ ప్రజల మధ్యకు నడక ద్వారా రావాలని నిర్ణయించారు. ఈ నెల 22, 23 తేదీల్లో ఆయన ధర్మవరం పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో విస్తృత పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు నేతృత్వంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్డీఏ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాదయాత్రకు సంబంధించిన కార్యాచరణపై చర్చించబడింది. ఈ పాదయాత్ర ప్రధానంగా పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, మౌలిక వసతుల లోపాలు, శుభ్రత, రోడ్లు, మురుగు కాల్వలు, డ్రైనేజీ, మెడికల్ సదుపాయాలు తదితర అంశాలను స్వయంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవడం లక్ష్యంగా ఉంటుంది. అలాగే గత సంవత్సరం కాలంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకోవడం, వారి అవసరాలను గ్రహించడం, తద్వారా రాబోయే రోజుల్లో మరింత సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగేందుకు మార్గరేఖలు రూపొందించడం ఈ పాదయాత్ర ఉద్దేశమని హరీష్ బాబు తెలిపారు. పట్టణంలోని ప్రతీ వీధిని సందర్శిస్తూ, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ, సమస్యలు విని వెంటనే స్పందించే తత్వాన్ని ప్రతిబింబించేలా ఈ పాదయాత్ర జరుగునుందని పేర్కొన్నారు. ఇది ఒకటి కేవలం పాదయాత్ర మాత్రమే కాకుండా, ప్రజల పాలనలో భాగస్వామ్యం కలిగే ప్రజా సంభాషణ వేదికగా మారనుంది. ప్రతి గడపకు ప్రభుత్వం - ప్రతి వ్యక్తికి అభివృద్ధి అనే లక్ష్యంతో జరగనున్న ఈ పాదయాత్రకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ముఖ్యంగా పట్టణ ప్రజలు విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా హరీష్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు, నాయకులు, బిజెపి మోర్చా నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.